# ఐ.టి.రంగంలో విశాఖకు ఉజ్వల భవిత

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఐ.టీ.రంగంలోవిశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, దేశంలో పెద్ద నగరాల మాదిరిగానే విశాఖను అత్యుత్తమ నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, గంటా శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం సాయంత్రం నోవాటెల్‌లో ఎ.సి.టి. ఫైబర్నెట్ అంతర్జాల సేవలను వీరిద్దరూ అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ సంయుక్త రాష్ట్రంగా ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నో ఐ.టీ.కంపెనీలను రాష్ట్రంలో నెలకొల్పారని, నేడు రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో విశాఖ కేంద్రంగా ఐ.టి. రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. అంతర్జాల సేవలు పెరుగుతున్న నేపథ్యంలో ఆయా సంస్థలు అందిస్తున్న వేగం విషయంలో వినియోగదారులకు కొంత అసంతృప్తి ఉందన్న మాట వాస్తమేనన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం అత్యుత్తమ వేగంతో నాణ్యత కలిగిన అంతర్జాల సేవలను అందిస్తున్న ఎ.సి.టి. సంస్థ వినియోగదారుల మన్ననలు పొందుతోందని, ఈ సేవలను మరిన్ని నగరాలకు విస్తరించాలన్నారు. కార్యక్రమంలో ఎ.సి.టి. సంస్థ సీఈవో ఎం.బాలా, ఎం.డి. సుందర్‌రాజు, మేనేజింగ్ పార్టనర్ వి.జానకిరామరాజు తదితరులు పాల్గొన్నారు.




ఎ.సి.టి. అంతర్జాల సేవలను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రులు పల్లె, గంటా తదితరులు